
చలం సమర్పించు, శ్రీరమణచిత్ర వారి
సంబరాల రాంబాబు
నిర్మాతలు జి.వి.ఆర్. శేషగిరిరావు
నిర్దేశకత్వం టి. మోహనరావు

కథాసంగ్రహం

పదికుటుంబాలు కలిసి కాపురంవుండే నాలుగిళ్ళ చావిడి. ఒకపోర్షన్‌లో బ్రహ్మచారి లారీడ్రైవర్ భీమయ్య, మరొకదాంట్లో వసపిట్టలైన చిలిపి దంపతులు ఆండాళ్ళమ్మ, అప్పలాచార్లూ: యింకోదాంట్లో రిటైర్డు సబ్‌రిజిష్ట్రారు ధర్మారావు, అతని భార్య పార్వతమ్మ, కొడుకు రఘూ, వేరేదాంట్లో అవతారం, దుర్గమ్మ, వాళ్ళమ్మాయి లక్ష్మి: మరొకదాంట్లో పేపరుపిచ్చి పానకాలరావు, కూతురు లీల, కొడుకు గోపాలు: ఇంకొకదాంట్లో సినిమా కథలు రాయాలని తహతహలాడే రచనాదురంధర రాఘవయ్య, అతని భార్య రత్తమ్మ: యిద్దరు చిన్నకొడుకులు వుంటారు.

అందరికీ అన్నిపనులూ, అడిగినప్పుడల్లా చేసిపెడుతూ, అందరిళ్ళల్లోనూ వారాలు చేసుకుంటూ మెట్లక్రింద చదువుకుంటూ బ్రతికే అనాధుడు సంబరాల రాంబాబు.

ఈ పదికుటుంబాలు కాపురముండే యింటికి కొన్నాళ్ళు పిచ్చాసుపత్రిలో వుండి, ఈనాడు పిచ్చి బాగయి, ఆరోగ్యంగా తిరిగి వస్తుంది లక్ష్మి. ఈమె దుర్గమ్మ అవతారాల కుమార్తె. ఈ లక్ష్మికీ పానకాలరావుగారి అబ్బాయి గోపాలుకూ పెద్దలు పెళ్ళి నిశ్చయిస్తారు. అప్పలాచార్యులు యీ అమ్మాయిని పిచ్చాసుపత్రిలో ఒకసారి చూసినందువల్ల ఆ విషయమై ఆండాళ్ళమ్మా అప్పలాచార్యులు వాగుడువల్ల నిశ్చితార్థంలోనే పెళ్ళిసంబంధం చెడిపోతుంది. ఆ నోటా యీ నోటా ఈ మాటలుపొక్కి, లక్ష్మి పిచ్చిదనీ ఆమె నెవరూ చేసుకోడానికి ముందుకురారు. చివరకు లక్ష్మిని రాంబాబుకు కట్టపెట్టాలని ఆమె తల్లిదండ్రులు అనుకుంటారు. అది విన్న రాంబాబు భీమయ్యసలహాతో, లక్ష్మిని ముందుగానే కావాలని ప్రేమించడం మొదలెడతాడు.

నాలుగిళ్ళ చావిడిలో ఎవరింట్లో చూసినా ఏదోఒక దొంగతనమే. ఆ దొంగ రాంబాబు అని అతనిపై విరుచుకుపడతారు. లక్ష్మివల్ల నిజం బైటబడుతుంది. దొంగ ఎవరోకాదు. దుర్గమ్మ తమ్ముడు వాసు. రాంబాబుకు ఎన్నోవిధాల సహకరించే ప్రొఫెసరు తన కుమార్తెను రాంబాబుకుయిచ్చి పెళ్ళిచెయ్యాలనుకుంటాడు.

అది తెలుసుకున్న లక్ష్మి, తన తెలివితేటలతో ప్రొఫెసరుగారి మనసుమార్చి, తాను రాంబాబును పెళ్ళిచేసుకునేలాగా ప్రొఫెసరు గారి దీవెన లందుకుంటుంది.

రాంబాబు బి. ఏ. ఫస్ట్‌క్లాసులో పాసవుతాడు. ఢిల్లీలో ఒక ఆఫీసరు ఉద్యోగానికి అప్లై చేస్తాడు. బి. ఏ. ప్లాసయినా, రాంబాబును ఆయింట్లో అందరూ హీనంగా చూడడం మానరు.

హఠాత్తుగా ఒకరోజు రాంబాబు, ఒకపెద్ద కోటీశ్వరుడి కొడుకని తెలిసి అవమానించిన వాళ్ళంతా అతనికి కానుకలిచ్చి, సేవలు చేయడానికి పోటీలు పడతారు. తర్వాత రాంబాబు సామాన్యుడని తెలిసి, అదేవ్యక్తులు తిరిగి అతనిని అగౌరవిస్తారు. ఈ మాయనాటకానికి నాంది లక్ష్మి అనితెలిసి అందరూ ఆమెపై దుమ్మెత్తిపోస్తారు. పిచ్చిదని నోటికొచ్చినట్లూ అంటారు. అదివిని సహించలేని రాంబాబు లక్ష్మికి పిచ్చిలేదని, ఆమె ఆడించిన నాటకంలో కీలుబొమ్మల్లాగ ఆడినవాళ్ళే పిచ్చివాళ్ళనీ బాహాటంగా నిరూపిస్తాడు.

లక్ష్మికి పిచ్చిలేదని గ్రహించిన గోపాల్, లక్ష్మినే 5 వేల కట్నంతో పెళ్లి చేసుకుంటానని, అవతారాన్ని అడుగుతాడు. లక్ష్మికీ, గోపాల్‌కూ పెళ్ళి నిశ్చయిస్తారు. అవతారం, దుర్గమ్మలు ఆ పెళ్ళికిష్టపడని లక్ష్మి నెలాగైనా ఒప్పించాలని, ఆ బాధ్యత రాంబాబుకు అప్పగిస్తారు. రాంబాబు లక్ష్మిని ఒప్పిస్తాడు. ఉద్యోగం కోసం ఢిల్లీ ప్రయాణమవుతాడు.

లక్ష్మి రాంబాబుల ప్రేమకథ ఏమవుతుంది ?
లక్ష్మికీ, గోపాల్‌కూ పెళ్ళి జరుగుతుందా ?
రాంబాబు జీవితం ఏ విధంగా పరిణమిస్తుంది ?
వివరాలు వెండితెరపై చూడండి.

పాట నెం. 1

పాడినవారు :
ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం.

జీవితమంటే అంతులేని ఒక పోరాటం
బ్రతుకు తెరువుకై పెనుగులాడుటే ఆరాటం
కృషిచేశావంటే ఎదురీదావంటే
సాధించేవు గెలిచేవు, నీదే జయం........
పాపను కడుపున మోసేతల్లికి పదిమాసాలూ పోరాటం
పుట్టినపాపకు నడిచేవరకు తప్పటడుగులే పోరాటం
కుటుంబభారం మోసేతండ్రికి సంసారం ఒక పోరాటం
విద్యార్థులకూ పరీక్షవస్తే చిత్రమైనదా పోరాటం.॥
క్రొత్తజంటకూ మూడురాత్రులూ తనివితీరని ఆరాటం
ఆతరువాతే మొదలవుతుందీ అహోరాత్రులూ పోరాటం
లెక్కకుమించిన పిల్లలకంటూ పోషించుటయే పోరాటం
డాబులుకొడుతూ ఓట్లనుకొంటూ డబ్బుదోచుటే పోరాటం.॥
న్యాయానికి అన్యాయానికి అనుక్షణం ఒక పోరాటం
మంచి చెడులకూ నిజానిజాలకు యుగయుగాలుగా పోరాటం
ఇరుగూపొరుగుల క్షేమంకోరని కాపురాలకథ పోరాటం
హృదయంలేని మనుష్యులమధ్య కలిసిబ్రతకడం పోరాటం.॥

పాట నెం. 2

పాడినవారు ;
పి. సుశీల, పిఠాపురం నాగేశ్వరరావు

ఆడ : పొరుగింటి మీనాక్షమ్మను చూశారా – వాళ్ళ
ఆయనచేసే ముద్దూముచ్చట విన్నారా – మిమ్మల్నే
పగలంతా యిద్దరికీ తగవులు ఎన్నున్నా
చీకటిపడితే పక్కకుజేరి రాజీకొస్తాడు – కోరిన
చీరలు ఇస్తాడు.

మగ : పొరుగింటి పుల్లయ్యగొడవ ఎందుకులేవే – వాడికి
జీతంకంటె గీతం ఎక్కువ తెలుసుకోవే
తప్పనిసరిగా ప్రతిసినిమాకు వెళతావూముందే
జీతంకాస్తా సినిమాకైతే మిగిలేదేముందే – చీరకు
మిగిలేదేముందే॥

ఆడ : పెళ్ళయి మూడు ఏళ్ళుగడిచినా
పొందిందేమిటి ఆండాళ్ళు

మగ : తల్లీతండ్రీ ప్రేమగుర్తుగా
పుట్టెను బుల్లి నామాలూ

ఆడ : పగలను చూపిపారేగాని
నగలెప్పుడైనా పెట్టారా – ఒక

ముత్యాల బేసరి యిచ్చిముక్కుకు అందంతెచ్చారా
నా ముక్కుకు అందం తెచ్చారా.

మగ : ఉద్యోగం ఒక మెట్టుదాటనీ కోరినదిస్తా నీకు
ఆడ : ఇష్టంలేదని చెప్పకూడదా ఎందుకులెండీ సాకు
మగ : మాటలతోటి రెచ్చగొట్టకే నన్నూ
ఆడ : బెదరింపులకూ లొంగేదాన్ని కానూ
మగ : కోపంవస్తే మనిషినికాను నేనూ
ఆడ : ఏం చేస్తారు ?
మగ : చెవులు మెలేస్తా
ఆడ : ఇంకేం చేస్తారు ?
మగ : దుంపతెంపేస్తా
ఆడ : ఆ తర్వాత
మగ : తాట ఒలుస్తా

పాట నెం. 3

పాడినవారు : పి. సుశీల.

మామా చందమామా
వినరావా నా కథ
వింటే మనసు వుంటే
కలిసేవూ నాజత........
నీ చల్లనీ కిరణాలలో జగమంతా మురిసెనే
నాలోన లోపమేమో నా మనసే కుమిలెనే
అందరికీ ఆనందం అందించే జాబిలీ
నాపైన నీకేలా రాదాయే జాలి ....॥
మచ్చ నీకువున్నా లెక్కచెయ్యరే
ముచ్చటైన నీ వెన్నెలనే మెచ్చుకుందు రందరూ
మచ్చలేని నన్నూ వెక్కిరింతురే
పిచ్చిదాన నంటూ నాపై లేని మచ్చవేశారూ
నిజము తెలిపినా వినరు
మనసు తెలుసుకోలేరు
నీవుగాక నా వెతలన్నీ వినేవారు ఎవ్వరు........॥

పాట నెం. 4

పాడినవారు :
ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం.

మామా చందమామా
వినరావా నాకథ
వింటే మనసువుంటే
కలిసేవూ నాజత

రూపము ఒకదీపము గతిలేని పేదకు
నీ కళలే సాటిలేని పాఠాలూ ప్రేమకు
నువులేక నువురాక విడలేవు కలువలూ
జాబిల్లీ ! నీ హాయీ పాపలకూ జోలలూ....॥
మింటిపైన నీవు ఒంటిగాడివై
అందరికీ వెన్నెలపంచ, రేయంత తిరగాలి
ఇంటిలోన నేను ఒంటిగాడినై
అందరికీ సేవలు చేయ రేయి పవలు తిరగాలి
లేరు మనకు బంధువులూ
లేరు తల్లి దండ్రులూ
మనను చూసి అయ్యోపాపం అనేవారు ఎవ్వరు....

పాట నెం. 5

పాడినవారు :

కన్నులే నవ్వేయీ వెన్నెలను చిందేయీ
సిగ్గులే పాడేయీ ఏమిటో ఈ హాయీ
ఎందుకో ఈ రేయీ

ఊహలే పిలిచేయి ఊసులే పలికాయీ
ఆశలే పొంగాయీ అందుకే ఈ హాయీ
చల్లనీ ఈ రేయీ....॥

మల్లెలు పూచే మనసులు రెండూ ఈ వేళ
ఒకటై చేరి ఊగెను నేడు ఉయ్యాల
సరాగాల తేలేను జగం మరచిపోయేను
ఎన్నడూ కననీ విననీ పండుగే చేసేను....॥
ఆశల రెక్కలు హాయిగ విప్పి ఎగరాలీ
అందని చక్కని చుక్కలలోకం చేరాలీ
విభేదాలు లేని వివాదాలు రానీ
ఈ చోట కలసీ మెలసీ కాపురం వుండాలీ....॥

పాట నెం. 6

పాడినవారు :

పి. లీల, కె. జమునారాణి, స్వర్ణ,
మాధవపెద్ది, పిఠాపురం, జె. వి. రాఘవులు.

విన్నారా ! విన్నారా ! ఈ వింతను విన్నారా
సంబరాల రాంబాబు శ్రీమంతుడయ్యాడు....॥
సకల సంపదలు భోగములు కలిగిన నీకు మంగళము
అందుకోవయా హారతులూ కలుగు నీకు శుభమంగళము॥విన్నారా॥
అందమైన మెట్లక్రింద రాంబాబు
ఒక రోజులోనె కోటికి పడగెత్తినాడు
కలిమి కలిసి వచ్చినా మారకూడదు

తన చిన్ననాటి స్నేహితులను మరువకూడదు
నన్నూ మరువకూడదు ॥విన్నారా॥
సిరిగలవాడివి మా బాబూ-నువ్వు
లక్ష్మీకుమారుడివి రాంబాబూ
పెట్టి పుట్టినావు నీవు రాంబాబూ-మా
మెట్లక్రింద పెరిగేవు చిట్టిబాబు
అదృష్టదేవత రాంబాబు-నిన్ను
ఏరికోరి వలచింది మా బాబు.... ॥విన్నారా॥

అన్నెం పున్నెం తెలియని మా రాంబాబు
నామాట నీవు వినవోయి ఓ ! రాంబాబు
లోకము మోసాల వలరా బాబూ – నువ్వు
తెలుసుకు మసలాలి ఓ ! రాంబాబు
ఆకలి అనగానె ఓ ! రాంబాబు
నిను అమ్మల్లె సాకింది నేనే బాబూ
నిను ఇన్నేళ్లు సాకింది నేనే బాబూ.... ॥విన్నారా॥

వెల : 10 పైసలు

స్వతంత్ర ఆర్టు ప్రింటర్సు, విజయవాడ-4.

సాంకేతిక వర్గం :

కథ, స్క్రీన్‌ప్లే	: కె. బాలచందర్
మాటలు – పాటలు	: రాజశ్రీ
సంగీతం	: కుమార్
కెమేరా	: పి. భాస్కరరావు
కూర్పు	: అంకిరెడ్డి
కళ	: యం. సోమనాథ్
స్టిల్సు	: మూర్తి
నేపథ్య గానం	: పి. సుశీల; పి. లీల; కె. జమునా రాణి; స్వర్ణ: పి. బి. శ్రీనివాస్; బాలసుబ్రహ్మణ్యం; మాధవపెద్ది; పిఠాపురం; జె. వి. రాఘవులు.
ప్రొడక్షన్ మేనేజరు	: కె. శేషగిరిరావు
దుస్తులు	: కృష్ణ
మేకప్	: సురేంద్రబాబు; నారాయణ; కృష్ణ; సత్యమూర్తి; నరశింహులు; & పాండ్యన్.
సహాయదర్శకులు	: యం. ఏ. రెడ్డి; కె. వి. రమణ రావు; ఆంజనేయులు.

నిర్మాత :
టి. మోహన్‌రావు

దర్శకత్వం :
జి. వి. ఆర్. శేషగిరిరావు


తారాగణం :

చలం

యస్. వి. రంగారావు గుమ్మడి, రేలంగి, పద్మనాభం,

శారద

గీతాంజలి, సూర్యకాంతం, హేమలత, మనోరమ, రాధాకుమారి, చంద్రమోహన్, రావి కొండలరావు, ప్రభాకరరెడ్డి, మిక్కిలినేని, సి హెచ్. కృష్ణమూర్తి, రామచంద్రరావు, భూసారపు, మోదుకూరి సత్యం, గణేష్, సారథి, ప్రసాద్, అప్పారావు, మాస్టర్ రవి, మాస్టర్ హరి.



చలం సమర్పించు శ్రీ రమణ చిత్ర వారి

సంబరాల రాంబాబు

దర్శకత్వం: జి.వి.ఆర్. శేషగిరిరావు　　నిర్మాత: టి. మోహనరావు

శ్రీ ఫిలిమ్స్